# హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక

## ఏడవ పాఠము

# శ్రమల ద్వారా క్రమశిక్షణ

*నా కుమారుడా ప్రభువు చేయు శిక్షను తృణీకరించకుము. ఆయన నిన్ను గద్దించినపుడు విసుకకుము, ప్రభువు తాను ప్రేమించు వారిని శిక్షించి తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును.*

*హెబ్రీ. 12:5,6*

**పాఠ్యోద్దేశము:** గ్రహీతల యొక్క ఆత్మీయ పరిస్థితిని మరిఎక్కువగా అర్థంచేసికొనుటకు, హెబ్రీ పదకొండు మరియు పన్నెండవ అధ్యాయములలో గ్రంథకర్త శైలిని అనుసరించి వారి పరిస్థితికి సంబంధించి తాత్కాలిక అభిప్రాయ మును ఏర్పరచుకొనుట. అప్పుడు వారి ఆత్మీయ పతనమునకు పరిశుద్ధాత్మ వెల్లడిచేసిన పరిష్కారమును మనము కనుగొనగలము.

## ఉపోద్ఘాతము

మనము తయారు చేసిన 'ఖచ్చితమైన సమస్యల పట్టిక'ను బట్టి హెబ్రీ క్రైస్తవులకు సంబంధించి మొదటి పది అధ్యాయములలో మనము దేనిని తెలుసుకొనగలిగామో, దానిని గూర్చి ఆలోచించు దము. మొదటిది, వారు నేర్చుకొనుటకు మందులు గనుక ఆత్మీయముగా యేసు యొక్క యాజకత్వమును అంగీకరించు స్థితిలో వారు లేరు. రెండవ పాఠమును చూడుము. తరువాత, ఆరంభ దినములలో వారు శ్రమలను సంతోషముగా అనుభవించినట్లు ఇప్పుడు అనుభవించుటకు ఇష్టపడుటలేదు (10:32). 'కుమారులతో సంభాషించినట్లు మీతో సంభాషించు ఆయన హెచ్చరికను మరచితిరని' వారిని గూర్చి 12:5,6లో మనము చూడగలము. 'మీరు దేవుని చిత్తమును నెరవేర్చినవారై, వాగ్దానము పొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమైయున్నద'ని 10:36లో గ్రంథకర్త చెప్పెను. మూడవ పాఠమును చూడుము.

ఖచ్చితమైన మాటల యొక్క భావమును అంచన వేయుటకు మరియు వారిలో గల ఇతర బలహీనతలను అర్థము చేసికొనుటకు '**ఊహించిన పట్టికను**' మనము తయారుచేసితిమి. ఈ సమస్యలను గూర్చి గ్రంథకర్త సుధీర్ఘముగా మాటలాడెను. గాని గ్రహీతలకు వాటిని వర్తింపజేయలేదు.

దయచేసి గమనించుము, ఇప్పుడు మనము వారి ఆత్మీయ సమస్యల లోతును గూర్చి సొంతముగా మన తాత్కాలిక అభిప్రాయమును తయారుచేయుటను ప్రారంభిం చితిమి. ఇది తాత్కాలికమైనదే, ఎందుకనగా భవిష్యత్తులో, తరువాత మనము పఠించ బోవు హెబ్రీ పత్రికను చదివినపుడు ఎదురౌ పరీక్షకు అది నిలవాలి. లేఖనముల నుండి ఏర్పరచుకొన్న అభిప్రాయములకు చట్టబద్ధత కలిగించితీరాలి కదా!

వారు దేవుని వాక్యము వినుటకు మందులని గ్రంథకర్త వారిని గూర్చి ఖచ్చి తముగా చెప్పెను. దాని అర్థము, వారు దేవుని వాక్యమును పఠించుట లేదు, లేక దేవుని వాగ్దానముల మీద వారికి నమ్మకము పోయినదని అర్థము. సాధారణముగా ఏ కార్యక్రమము పట్లయిన నమ్మకము పోయినట్లైతే, అది నష్టమును కలిగించును మరియు దాని పట్ల ఆసక్తి మందగించుటకు కారణమగును. అందుకే గ్రంథకర్త 'మీ ధైర్యము విడిచిపెట్టకుడి' అని చెప్పెను (10:35). వారు వెనుకకు మళ్ళుటను గూర్చి అతను మాటలాడెను. వారి విశ్వాసములో లోపమున్నది, వారు దేవునికి చేరువైయుండ వలసినవారు.

ఇతర సూచన మాటలను బట్టి, వారు కొట్టుకొనిపోవుచున్నారని ఊహించగలము. అనగా తమ కొరకు తామే ఆత్మీయ గురులను వారు ఏర్పాటు చేసుకొనలేక పోవు చున్నారు (2:1). కొంతమంది సభ్యుల హృదయములు తమ సొంత పాపములను బట్టి కఠినములాయెను, లేక కఠిన పరచబడుతూ ఉండవచ్చును (3:12-14) యేసు మరల వచ్చి క్రైస్తవులమైన మనకు చివరి పరీక్షపెట్టునపుడు, తప్పిపోవు అపాయకరమైన స్థితిలో వారున్నారు (4:1; 6:7,8; 9:27). ఆత్మీయ పతనమే దాని ఫలితము, అయినను ఇది సంపూర్ణతకాదు, సోమరితనము, ఇది ఒక మానవ సమస్య, వెల్లడాయెను గాని, ఇంకను దేవునిబిడ్డలైన తమ సంఘ కుటుంబమునకు వారు సహాయము చేయు చున్నారు (6:9-12). కొంతమంది సభ్యులు మారుమనస్సు పొందలేని స్థితికి దిగజారి పోయిరేమో (6:4-6; 10:26-31; 12:17). వారి విశ్వాస క్షీణత యొక్క ఫలితమే పైన చెప్పినది.

హెబ్రీ పత్రికను ఎక్స్‌జిసస్ చేయు పనిని ముగించబోవు మనము కొన్ని ప్రశ్నలను గూర్చి ఆలోచించవలసిన అవసరమున్నది. యేసు యాజకత్వమును గూర్చి ఈ క్రైస్తవులకు మరలా ఉపదేశించవలసిన అవసరం ఎందుకు ఏర్పడి ఉంటుందని గ్రంథకర్త భావించెను? దయచేసి గతపాఠమును చదువుము. వారు వెలిగింపబడి ఒకప్పుడు బాగా పరుగెత్తుచుంటిరని ఆ పాఠము చివర చూచితిమి (3:14; 10:32). కొన్ని వ్యాఖ్యాన గ్రంథములు చెప్పినట్లు యూదా మతము వైపు వారు మళ్ళుతున్నారా?

నాటి గ్రహీతలు కలిగియున్న బోధకు సంబంధించిన సమస్యకు చూపబడిన పరిష్కార సూత్రము, నేటి క్రైస్తవులు కూడా అలాంటి సమస్యను కలిగియుంటే, ఆ సూత్రమే ఇప్పుడు కూడా వర్తించును. అప్పుడు ఈ పాఠము సిద్ధపరచబడిన ఉద్దేశము నెరవేరినట్లే. మనము యూదా సంస్కృతికి చెందని వారమైతే యూదా మతం వైపు మరలే ప్రమాదం లేదు కదా! వారు, ఆత్మీయ

ఎదుగుదలకు సంబంధించిన సమస్య కలిగియున్నారని భావించి కూడ, అలాంటి ఆత్మీయ పెరుగుదలకు సంబం ధించిన సమస్యలు మనకు లేవనుకొంటే, పరిశుద్ధాత్మ వారికి, మనకు ఇచ్చిన దైవిక పరిష్కారమును మనము పోగొట్టుకొన్నవారమౌదుము.

సంఘము నిమిత్తము దేవుడు అబ్రాహామునకు చేసిన వాగ్దానమును స్థిరపరచు టకై ప్రమాణము చేసిన సంగతిని గ్రంథకర్త హెబ్రీ క్రైస్తవులకు ఎందుకు జ్ఞాపకము చేసెనని మనము మరియొక ప్రశ్న అడుగవలెను (6:13-20; 11:39,40). ఈ పత్రికను ఎక్స్‌జిసెస్ చేయు పనిని (ఈ పత్రికను పొందినపుడు, పత్రికను పొందినవారి మధ్య ఏమిజరుగుచున్నదో కనుగొనుట) మనము పూర్తిచేయబోవుచుండగా, ఈ ఆలోచనలను మనము మనస్సునందుంచుకొనవలయును.

## పాఠము

ప్రేమను గూర్చి మనము చర్చించదలచుకొంటే మనకు నచ్చిన అధ్యాయమేది?

1 కొరింథీ పదమూడవ అధ్యాయము!

విశ్వాసమును గూర్చి మనము చర్చించదలచుకొంటే మనకు నచ్చిన అధ్యాయము ఏది?

హెబ్రీ పదకొండవ అధ్యాయము!

వారు కలిగియున్న సమస్యలకు పరిష్కారములను ఈ అధ్యాయములలోనే వారికి చూపుటకు 1 కొరింథీ మరియు హెబ్రీ పత్రికలలో, వాటికి ముందున్న అధ్యాయములలో దానిని ప్రారంభించి, వాటికి తరువాత అధ్యాయములో దానిని కొనసాగించి గ్రంథకర్త ఆ పనిని ముగించెను. ఈ విధానమును అనుసరించి మనము ఈ అధ్యాయములను చదవని యెడల, విశ్వాసము, ప్రేమను గూర్చి ఎక్కువ విషయములను నేర్చుకొనగలము, అయితే గ్రహీతలు ఏ సందేశమును అర్థము చేసికోవాలని గ్రంథకర్త కోరెనో, దానిని మాత్రము మనము పోగొట్టుకొందము.

సందర్భానుసారముగా మనము హెబ్రీ 11వ అధ్యాయమును చదవదలచుకొంటే, 10వ అధ్యాయములో మనము దేనిని గ్రహించామో, దానిని సంక్షిప్తముగా సమీక్షించుదాము. 10:18లో గ్రంథకర్త, యేసుక్రీస్తు యొక్క యాజకత్వమును గూర్చి సుదీర్ఘమైన సంభాషణ చేసియున్నాడని జ్ఞాపకము చేసికొనుము. యేసుక్రీస్తు మెల్కీసెదెకు క్రమము చొప్పున ప్రధాన యాజకుడుగా ఉండుటకు పిలువబడెను గాని లేవి యాజకత్వ క్రమము చొప్పున కాదను విషయమే ఇక్కడ ప్రాముఖ్యమైనది (4:14-10:18). ఘనమైన ఈ యాజకత్వపు క్రమమును గ్రహీతలు చూడలేక పోతున్నా రేమో! కేవలము విశ్వాసము ద్వారా మాత్రము దీనిని చూడగలరు. 13:9-14లో గల హెచ్చరికను చూడుము.

ఈ హెబ్రీ క్రైస్తవులు యూదా మతములోనికి తిరిగి వెళ్ళుచున్నారు అనుటకు ఎటువంటి సూచనలు లేకపోయినప్పటికిని, యేసు యొక్క యాజకత్వపు క్రమమును గూర్చి వీరు బలహీనమైన విశ్వాసము కలిగి యున్నారు. లేవి యాజకత్వపు క్రమములో జరుగు కార్యక్రమములో ఎక్కువ భాగమును భౌతిక నేత్రములతోచూడవచ్చును, గాని యేసు యాజకత్వ క్రమము అలా కాదు. బహుశా అందుకేనేమో, మెల్కీసెదెకు క్రమముచొప్పున ప్రధాన యాజకుడుగా ఉండుటకు యేసుక్రీస్తు పిలువబడెనను మాట, గ్రంథకర్త పదేపదే పునరుద్ఘాటించెను (5:6; 6:20; 7:1-21). 'ఇందును గూర్చి మేము చెప్పవలసినవి అనేక సంగతులున్నవి గాని, మీరు వినుటకు మందులైనందున వాటిని విశదపరచుట కష్టము' (5:11)యని గ్రంథకర్త చెప్పెను. వినుటవలన విశ్వాసము కలుగును యని మరల చెప్పవచ్చును. (రోమా 10:17).

యేసు యొక్క ఘనమైన యాజకత్వమును గూర్చి వివరించిన తరువాత, హెబ్రీ క్రైస్తవులు దేవుని కృపాసనము యొద్దకు ధైర్యముతో చేరవచ్చని గ్రంథకర్త వారిని హెచ్చరించెను (10:19-23). భూమి మీద ఆదామునందు జీవిస్తూ, అతి పరిశుద్ధ స్థలమైన దేవుని సన్నిధిలో జీవించుటకు బలమైన విశ్వాసము అవసరము. 6:19, 29; 10:19-22 చూడుము.

దేవుని సన్నిధికి చేరమని విజ్ఞప్తి చేసిన తరువాత, దేవుని ఇంట్లో పిల్లలవలె ప్రవర్తించమని గ్రంథకర్త వారిని హెచ్చరించెను (10:24,25; 2:11-13). సంఘము ఎలాగు దేవుని ఇల్లు అయినదో, అబ్రాహాము సంతానముతో కూడ మనము ఎలాగు సమానవారసులు కాగలిగామో అను విషయములను గూర్చి గ్రంథకర్త ఎలాగు నొక్కి చెప్పెనో, వాటిని గ్రహించుటకు దయచేసి ఈ విషయములను గమనించుము (2:10- 16; 3:6; 6:13; 12:4-6). న్యాయబద్ధముగా కుమాళ్ళయిన వారు మాత్రమే తండ్రి చేసిన వాగ్దానమునకు వారసులు కాగలరు. పన్నెండవ అధ్యాయములోనికి అడుగు పెడుతున్నప్పుడు, మనము దీనిని మన మనస్సులో ఉంచుకొందము.

గ్రంథకర్త అందించిన చారిత్రాత్మక సమచారం మరియు 10వ అధ్యాయములో చెప్పిన హెచ్చరిక మాటలకు, 12వ అధ్యాయములోగల హెచ్చరికకు మధ్య, విశ్వాస అధ్యాయము అని పిలువబడు హెబ్రీ11వ అధ్యాయము ఎలాగు పనిచేయునో మనము దానిని పరిశీలించుదము. దయచేసి 10:35-39ను చదువుము. 'నీతిమంతుడు విశ్వాసమూలమున జీవించు'నని హబక్కూకు 2:4లోగల లేఖనమును గ్రంథకర్త తన హెచ్చరికలో ఎలాగు పొందుపరచెనో గమనించుము. 'తొలి దినములలో గ్రహీతలు విశ్వాసమూలముగా జీవించిరి.' దేవుని పిల్లలుగా వృద్ధిచెందుటకు, దేవుని కార్యక్రమము వారి హృదయముల మీద, మనస్సుల మీద వ్రాయబడునట్లు వారికి ఓరిమి అవసరమై యున్నది. వారు తమ ధైర్యమును పోగొట్టుకొని లోక సంస్కృతి వైపు తిరిగి వెళ్ళిపోయే ప్రమాదమున్నది.

దయచేసి గ్రంథకర్త వినియోగించు మూడు మెట్ల పద్ధతిని గమనించుము:

**మొదటి విషయము** -గ్రహీతలు తమ సంస్క ృతి నుండి ఎరిగియున్న విషయ ములు: 11:38లో గ్రంథకర్త వెల్లడి చేసిన, 'గొప్ప సాక్షి సమూహమైన మేఘము'ను గూర్చి వారికి తెలుసును. వారు పుట్టినప్పటి నుండి ఈ ప్రజల విశ్వాసమును గూర్చి వినియే ఉంటారు. ఇందులో సందేహము ఏ మాత్రము లేదు. దేవుడు శ్రమల ద్వారా తీసుకొను క్రమశిక్షణ చర్య వలన, వారు తమ బలమైన శీలమును ఎలాగు వృద్ధిచేసికొనిరో దానిని కూడ వీరెరుగుదురు. (శ్రమల వలన కలుగు బాధలలో జాగ్రత్తగా వ్యవహరించిన మానవుడు జ్ఞానము, ధైర్యమును పెంపొందించుకొనును. శ్రమలకు అవతలివైపు (తొలగిపోయినపుడు) మన నిరీక్షణ ఫలించునని మనము గ్రహించినపుడు, బాధలు మనకు బాధలనిపించక, సంతోషమును కలుగుజేయును. బిడ్డలను ప్రేమించు తల్లిదండ్రులు ఈ విధమైన క్రమశిక్షణను ఎరుగుదురు గనుక హెబ్రీ గ్రంథకర్త 12వ అధ్యాయములోగల విషయములను గ్రహించుటకు అతడు మన తెలివిని మనము వాడుకోవాలని కోరెను). గొప్ప విశ్వాసము కలిగి భూమి మీద జీవించిన ఈ విశ్వాస వీరులను అనుసరించిన తమ మొదటి దినములలో, ఈ హెబ్రీ క్రైస్తవులు వారిని జ్ఞాపకము చేసికొని ఉంటారు. 11వ అధ్యాయములోని విశ్వాస ప్రజలను గూర్చి హెబ్రీ క్రైస్తవులు ఎరుగుదురు మరియు వారు ఒక సమయములో అలాంటి విశ్వాసం కలిగియున్నారని వారికి తెలుసు.

**రెండవ విషయము**- ఈ హెబ్రీ క్రైస్తవులు వారి విశ్వాసం మందగించిపోవుట చూడలేక పోయినారు మరియు:

> *వీరందరు తమ విశ్వాసము ద్వారా సాక్ష్యము పొందిన వారైనను, మనము లేకుండ సంపూర్ణులు కాకుండు నిమిత్తము, దేవుడు మన కొరకు మరి శ్రేష్ఠమైన దానిని ముందుగా సిద్ధపరచెను గనుక వీరు వాగ్దాన ఫలము అనుభవింపలేదు* హెబ్రీ 11:39-40

పదకొండవ అధ్యాయములో గ్రంథకర్త చెప్పిన ఈ ప్రజలు గొప్పవిశ్వాసము కలిగియుండిరి. అయినను ఈ పత్రిక పొందిన గ్రహీతలు యుగసమాప్తమందు వీరితో చేరినపుడే, 'నిరీక్షణకు సంబంధించిన' వారి విశ్వాసము వాస్తవరూపము దాల్చును. ఇవి కొద్ది మాటలే, గాని శక్తివంతమైన భావము అందులోగలదు. హెబ్రీ క్రైస్తవులపై దీని ప్రభావము గొప్పగా ఉండియుండవచ్చును. పాత నిబంధనలో విశ్వాస వీరులైన వారి కథానాయకులు, దేవుని ప్రజలుగా తమ శీలమును పెంచుకొనుటకు ఎన్నో శ్రమలు పొందిరి. బాప్తిస్మము పొందినప్పటి నుండి విశ్వాసము ద్వారా హెబ్రీ క్రైస్తవులు, ఏ యాజకత్వమునందు ఆనందిస్తున్నారో, దానిని పోలిన యాజకత్వము క్రమములోనే అబ్రాహాములాంటి మనుష్యుల విషయములో దేవుడు చేసిన ఆత్మీయ ఆశీర్వాదము లకు సంబంధించిన వాగ్దానము నెరవేరెను.

యేసు యొక్క యాజకత్వము మెల్కీసెదుకు యాజకత్వపు క్రమములో చేరినను, తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా దేవుడనుగ్రహించిన క్రొత్త నిబంధనను స్వీకరించిన వారికి, అది గొప్పగా పరిచర్యచేయుచున్నది (4:14-16). యేసు ప్రధాన యాజకత్వ పదవి కొరకు భూమి మీద శిక్షణ పొంది సిద్ధపడెను గనుక ఈయన యాజకత్వము ఘనమైనది (2:17,18; 5:7-10). సిలువపై యేసు శ్రేష్ఠమైన రీతిలో తన్నుతాను బలిగా అర్పించుకొనిన విధానమును బట్టి ఇది ఘనమైనది (9:9-14). దేవుని నిబంధనలో యేసు, తనంతట తానే జీవనియమమైయున్నాడు గనుక ఇది శ్రేష్ఠమైనది. 1 యోహాను 1:1-4; 1 కొరింథీ. 9:21; కొలొస్స. 1:27ను చూడుము.

ఇక్కడ, 'గ్రహీతలకు ఏమి తెలియునో, వాటిని మనము తెలిసికొనవలసిన అవసరమున్నద'ను బైబిలు వ్యాఖ్యాన సూత్రమును మనము జ్ఞాపకము చేసుకొనవలసి ఉన్నది. ఏ సువార్త ద్వారా ఈ హెబ్రీ క్రైస్తవులు వెలిగింపబడిరో, ఆ సువార్తను గూర్చి వ్యక్తిగతముగాను ఖచ్చితముగాను మనము తెలిసికొనవలయును. వారికి బోధింపబడిన దానిపై విశ్వాసమును బట్టి ఒకప్పుడు భౌతిక వస్తువులన్ని కోల్పోవుటకు సిద్ధపడిరి. వారికి బోధింపబడిన అదే సువార్తను మనము రూఢిగా ఎరిగియుండవలెను.

మనలో కొంతమంది క్రైస్తవులైనను, హెబ్రీ 10:32-34 ఇపుడు మనకు వర్తించదు అని అనుకొనవచ్చును. పదకొండవ అధ్యాయములో ఉన్నవాటిని గూర్చి, వారి కాలములో అది కొంత తీవ్రమైనదిగానే వారు దానిని భావించి ఉండవచ్చునని మనలో కొంతమంది అనుకోవచ్చును. 11:36-38ను మరల చదువుము. 'అట్టి రక్షణ ప్రభువు బోధించుట చేత ఆరంభమైనదని' సంక్షేపముగా చెప్పబడిన మాటను మనము ఆలోచించవలెను.

తాము సువార్త విని క్రైస్తవులైన మొదటి రోజులలోనే గ్రహీతలు ఈ క్రింది పది పేరాలలోగల విషయములను ఎరిగిఉంటారు. 11:39,40లో గ్రంథకర్త తెలిపిన విషయమును మనము సంపూర్ణముగా అభినందించుటకు వారికి తెలిసిన విషయము లను పాఠకులుగా మనము ఎరిగి ఉండవలయును. క్రైస్తవ వేదాంతము, నీతి మరియు అభ్యాసమును గూర్చి గ్రహీతలు ఎన్నడు బోధింపబడలేదని గ్రంథకర్త ఈ పత్రిక వ్రాయలేదు. తాము ఎరిగియున్న వాటిపై వారు తమ విశ్వాసమును కట్టుకొనగలిగినట్లు వారికి బోధింపబడిన సువార్తనే మరల ఇప్పుడు వారికి జ్ఞాపకము చేయుటకు వ్రాయబడెను.

వారు మొదట వెలిగింపబడినపుడు, వారికి ఏమి బోధింపబడినదో మనము దానిని పునరాలోచించుటకు ఎక్సజీటికల్ పనిని విడిచిపెట్టుదము.

'అట్టి రక్షణ ప్రభువు బోధించుట చేత ఆరంభమైనద'ను (2:3) సంపూర్ణ సువార్త, హెబ్రీ క్రైస్తవులకు బోధింపబడెను. నజరేయుడైన యేసే, తమ పితరులు ఎదురు చూచిన క్రీస్తని వారెరిగిరి.

హెబ్రీయులనుండి క్రైస్తవులైన వీరు, మొదట నుండి తమకు గల విశ్వాసముతో తాము ఇప్పుడు విన్నవాటిని జతపరచుటయే, వీరికిని మరియు మిగతా యూదా జనసమూహమునకు మధ్యగల వ్యత్యాసము (4:2).

దేవుని రాజ్యములో మానవులు ఎల్లప్పుడు దేవునికి బిడ్డలుగా ఉండుటయే ఆయన కార్యక్రమమని వారు ఎరుగుదురు. ఎఫెసీ1:3-6ను చూడుము. ఈ లక్ష్య సాధనలో అన్యులైన క్రైస్తవులు తమతో కూడ పాలిభాగస్థులని వారికి తెలుసును. ఇశ్రాయేలీయులందరు రక్షింపబడు దురని దేవుడు అబ్రాహాముతో చేసిన వాగ్దానము నెరవేర్చుచుండెను. 1 కొరింథీ 10:11; రోమా 11:26,27 ను చూడుము. అయినప్పటికిని, ఈ పత్రికను పొందు సమయమునకు తాము దేవుని కుమారులమను తమ గుర్తింపును వారు మరచిరి (12:5,6). కుమారత్వము వారి వాస్తవమైన గుర్తింపుకాకపోయెను. తాము దేవుని కుమారులమను గుర్తింపుతో వారు ప్రతిదినము ఈ లోకమునుఎదుర్కొన లేకపోయిరి.

విశ్వాసులైన ప్రజలందరిని విమోచించుటకు యేసు సీయోను నుండి వచ్చెను. హెబ్రీ 9:15ను చూడుము. మొదటి అధ్యాయములో గ్రంథకర్త యేసు యొక్క రాజరికమును స్థాపించెను. తరువాత అధ్యాయములలో యేసు యొక్క యాజకత్వ మును అతడు వివరించెను. యేసు అధిపతి మరియు రక్షకుడైయున్నాడు (అపో.కార్య. 5:31). ఇదే దేవుని యొక్కయు క్రీస్తు యొక్కయు రాజ్యము (ఎఫెసీ. 5:5). మనము మరియు అన్నికాలములలో నున్న విశ్వాసులైన ప్రజలందరు ఈ రాజ్యములో పౌర సత్వము కలిగియున్నాము. విశ్వాసులమని మనము తీర్పు తీర్చబడితే దేవుని బిడ్డలుగా ఆ రాజ్యమును స్వతంత్రించుకొందము. హెబ్రీ. 9:27,28; 12:28; మత్తయి 8:11,12; ప్రకటన 21:7ను చూడుము.

ఇప్పుడు దేవుని కృపనుబట్టి క్రైస్తవులు నిర్మలమైన మనస్సాక్షి కలిగి దేవుని సన్నిధికి చేరవచ్చును. 'నేను మీ దేవుడనైయుందును మీరు నా ప్రజలైయుందురు మరియు మీ పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొనననని' (8:10-12) చెప్పిన ఈ రెండు భాగములే క్రొత్తనిబంధనలో చేయబడిన ఏర్పాటుయైయున్నది. పరలోక మందున్న వాటిని పోలిన వస్తువులు (భౌతిక ఇశ్రాయేలు) బలుల(ఎడ్లు, మేకలు) వలన శుద్ధిచేయబడవలసియుండెను గాని వీటికంటే పరలోక సంబంధమైన శ్రేష్ఠమైన బలుల వలన, క్రైస్తవులు మరియు క్రీస్తుకు పూర్వముండిన విశ్వాసులు (9:15) కూడ శుద్ధిచేయ బడవలసియుండెను (హెబ్రీ 9:23).

లోకములోగల పాపి, అతడు లేక ఆమె క్రీస్తునందు విశ్వాసముంచి మారుమనస్సు పొంది (ఒప్పుకొనుటలో, విశ్వాసము మారుమనస్సు ఇమిడి యుండును), క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినపుడు సిలువపై ఆధారపడిన ఈ రెండు కృపలు వాస్తవమగును. క్రైస్తవులు దేవునితో సహవాసము కలిగి (అతిపరిశుద్ధ స్థలములో ప్రవేశము కలిగి) జీవించుదురు. పాపముతో మనము పోరాడుచున్నను, విశ్వాసము వలన నీతిమంతు లుగా తీర్చబడు బోధను బట్టి మనము నిర్మలమైన మనస్సాక్షి కలిగి నీతిమంతులుగా తీర్చబడుచున్నాము. మనము నీతిమంతులుగా లెక్కించబడు చున్నాము (రోమా 3:21- 25; 2 కొరింథీ. 5:21). దేవునితో సమాధానము కలిగిఉండడమే దాని ఫలితము. రోమా 4:25-5:1ను చూడుము. క్రొత్తగా దేవునితో సమాధానము కలిగియుండినందున దేవుని మహిమలో పాలు పొందుదమను నిరీక్షణను కలిగియుందము.

దేవుని మహిమలో పాలు పొందుదమను నిరీక్షణను బట్టి అతిశయ పడుదము (రోమా 5:2). విశ్వాసమునకు సంబంధించిన ప్రతి విషయము నిరీక్షణతో ముడిపడి యుండవలెను. విశ్వాసము యొక్క నిర్వచనమును చూడుము (11:1). రోమీయులకు వ్రాయబడిన పత్రిక అయిదవ అధ్యాయము మొదటి రెండు వచనములలో యేసు యొక్క యాజకత్వము, క్రైస్తవుల కొరకు పనిచేయుచున్నది. మనము శ్రమలయందును అతిశయపడుదము. ఎందుకనగా మనము దేవుని కుమారులు కుమార్తెలుగా వృద్ధి చెందుటకు ఇది ఆయన కార్యక్రమమైయున్నది. రోమా 5:3-5; 2 కొరింథీ. 6:14-18ను చూడుము. దానిని పోలిన ఆత్మీయ అభివృద్ధికి సంబంధించిన అభ్యాసపు కార్య క్రమమును మనము రోమా 5:3-5 మరియు హెబ్రీ. 12:4-13లో చూడగలము.

హెబ్రీ. 10:19 నుండి 12:13 వరకు పఠించుటకు, రోమా 5:1-5లోగల విషయ ములు సంక్షేపముగా ఎలాగు ఉపయోగపడునో దయచేసి గమనించుము. దేవుని ఆత్మీయ కుటుంబములో క్రైస్తవులు దేవునితో సమాధానము కలిగియున్నారని ఈ రెండు లేఖన భాగములు తెలుపుచున్నవి. ఆరోగ్యదాయకమైన కుటుంబము లన్నిటిలో తల్లిదండ్రులు తమ పిల్లల ఆత్మీయ ఎదుగుదలకు సంబంధించి ఒక కార్యక్రమమును కలిగియుందురు. ఈ ఆలోచన హెబ్రీ పత్రిక పన్నెండవ అధ్యాయ ములో సంపూర్ణముగా వివరించబడినది. తలిదండ్రులముగా మనము మన పిల్లలని చెప్పుకొంటున్నట్లే దేవుడు మనలను పిల్లలని చెప్పుకొంటునట్లు దయచేసి గమనించండి. వారి ఆత్మలు దేవుని యొద్ద నుండి వచ్చినవి. ఆయన మన ఆత్మలకు తండ్రి. తలి దండ్రులు పిల్లల మానవత్వమును ఉత్పత్తి చేస్తారు. హెబ్రీ 12:9 జాగ్రత్తగా చదవండి. దేవునితో మనము సహ తలిదండ్రులము. ఆయన నిత్య పిల్లలను మనము పెంచు తున్నాము. యెషయా 43:6-7; యెహెజ్కేలు 16:20ను చూడండి.

ఆత్మీయ ఎదుగుదల లేక పరిశుద్ధపరచబడుట క్రొత్తనిబంధనలో ఇంకొక భాగము. ఇక్కడే విశ్వాసులైన క్రైస్తవుల మనస్సులో హృదయములో దేవుడు తన ధర్మవిధులను ముద్రించును-(వ్రాయును) (8:10). క్రీస్తునందున్న మానవులకు ఇది దేవుని కార్య క్రమమైయున్నది (రోమా 8:28-30) మన విషయములో దేవుని కార్యక్రమము అమలు పరచబడునట్లు 'క్రీస్తునందు'

ఆయన అనుగ్రహించు కృపలు అవసరమైయున్నవి. దేవుని వాక్యము మనము పఠిస్తూ ఉండగా, సృష్టిలోగల దేవుని కార్యక్రమమునకును మరియు దేవుని కృపకు మధ్యగల కొంత దూరమును మనము గమనించవలయును. కొందరు దేవుని కార్యక్రమమును మరచి, ఆయన కృపలతోనే ముందుకు సాగవలెనను కొంటారు. 'క్రీస్తునందు' ఈ రెండు కలిసే పనిచేయును. 'క్రీస్తునందు' మన కొరకు పని చేయు ప్రతి ఆత్మీయ ఆశీర్వాదమును బట్టి, 'శ్రమల ద్వారా శిక్షణ'అను కార్య క్రమమునందు దేవుని బిడ్డలు ఆతిశయించుదురు (ఎఫెసీ 1:3). తన కృపలనుమనకను గ్రహించుటలోగల దేవుని ఉద్దేశమును గ్రహించకుండా, ఆయన కృపలను గూర్చి మనము ఆలోచించలేము. యేసు అనేకులైన కుమారులను మహిమకు తెచ్చిన తరువాత, దేవుని ప్రేమించు వారి కొరకు దేవుడు ముందుగా నిర్ణయించిన కార్యక్రమము పూర్తియగును (2:10).

ఈ గ్రంథములో గ్రంథకర్త చేసిన హెచ్చరిక (13:22), అతని లక్ష్యము సాధించుటకు 11:39,40 ఎలాగు ఉపయోగపడెనో తెలిసికొని అభినందించుటకు ఈ వచనములను మరల చదువుము. దేవుడు తన రాజ్యములో కుమారులను చేర్చుకొనుటకు ఈ విశ్వమును సృజించెను. జగత్తుకు పునాది వేయకముందే ఆయన ఈ కార్యక్రమము నకు తన మనస్సులో ఒక రూపమిచ్చెను. ఇది ఆయన మర్మమైనయున్న జ్ఞానము. ఆయనను ప్రేమించు పరిపూర్ణులైన వారికొరకే ఈ కార్యక్రమము. 1 కొరింథీ. 2:6-9ను చూడుము. క్రీస్తును ఈ లోకమునకు పంపక ముందు, ఆయన మానవాళితో నానా విధములుగా పనిచేసెను. ప్రవక్తల ద్వారా, దూతల ద్వారా పలుకబడిన సందేశ మును బట్టి కొందరు దేవుని యెడల విశ్వాసులైయుండిరి (1:1; 2:2). వారిలో కొంత మందిని గూర్చి పదకొండవ అధ్యాయములో రచయిత వ్రాసెను.

ఆదాము హవ్వలు మొదట దేవుని నిత్యరాజ్యములో శక్తి సామర్థ్యముగల పిల్లలుగా ఉండిరి, గాని వారు నిబంధనను అతిక్రమించిరి. తత్ఫలితముగా, పాపము మరియు పాపము ద్వారా మరణము లోకములో ప్రవేశించెను (రోమా 5:12). దేవుడు అబ్రాహాము వచ్చువరకు మానవజాతితో పలురకాల నిబంధనలు చేయుచువచ్చెను. అలాంటి వారిలో హేబెలు, హనోకు మరియు నోవహు కలరు. వారు, దేవుడు తమను ఎందుకు సృజించెనో ఎరిగి, దేవుని వాగ్దానములయందు విశ్వాసముంచిరి, మెల్కీసెదెకు యాజ కత్వము కాలమున దేవుడు అబ్రాహాముతో నిబంధనలను చేసెను. ఆ నిబంధనలలో గల ఆత్మీయ ఆశీర్వాదములు 'క్రీస్తునందు' నేటికి పనిచేయుచున్నవి. యుగముల అంతము వచ్చెనని గ్రహీతలు గ్రహించాలని రచయిత కోరెను (1 కొరింథీ 10:11). దేవుని సృష్టి యొక్క ఫలము 'క్రీస్తునందు' ఫలించుచున్నది. హెబ్రీ క్రైస్తవులు కూడా అందులో గలరు. పదకొండవ అధ్యాయములో విశ్వాసులైన ఏ ప్రజలను గూర్చి గ్రంథకర్త ఉదహరించెనో, వారు దేవుడు తమకు చేసిన వాగ్దానములను క్రీస్తునందు మాత్రమే కోయగలిగిరి. ఆనాటి హెబ్రీ క్రైస్తవులు మరియు నేటి క్రైస్తవులు అదే రాజ్య మందున్నారు. మత్తయి 8:11ను చూడుము. మనము దేవుని రాజ్యమును మరియు అందున్న జీవమును స్వతంత్రించు కొందము. మత్తయి 19:29; 25:34; ప్రకటన 21:7ను చూడుము. యేసు దేవునికి రాజ్యమును అప్పగించునపుడు, అందులో విశ్వాసముతో జీవించిన ప్రజలందరికి అది సంభవించును. 1 కొరింథీ. 15:24-28ను చూడుము.

పైన చెప్పిన కార్యక్రమములు మరియు కృపలు, గ్రంథకర్త పేర్కొన్న 'రెండవ విషయముల' క్రిందికి వచ్చును. 11వ అధ్యాయములో ఉదహరించబడిన విశ్వాసము గల ప్రజలందరిని గూర్చి హెబ్రీ క్రైస్తవులకు తెలియును (మొదటి విషయము). తాము వెలిగింపబడిన' మీదట తమ పూర్వపు దినములలో ధైర్యము కలిగించిన సువార్తను వారు జ్ఞాపకముంచుకొనవలసిన విషయమును వారెరుగుదురు (4:14; 10:32). క్రీస్తు నందు వీరి పట్ల జరుగుచున్నవన్ని జరుగకపోతే (రెండవ విషయము)., విశ్వాసము గల ప్రజలకు ముందు చేయబడిన వాగ్దానములు నెరవేరవని గ్రంథకర్త గ్రహీతలకు జ్ఞాపకము చేసెను.

**మూడవ విషయము - హెచ్చరిక.** ఈ పత్రిక పొందిన సమయానికి 'చనిపోయిన పితరులందరు విశ్వాసము ద్వారా ఇంకను జీవిస్తున్నారను' (11:13) వాస్తవమును గ్రహీతలు గ్రహించడమే ఒక ముఖ్యవిషయము. 'విశ్రాంతి' ఇప్పుడు కాదను వాస్తవ మును వారు గుర్తించాలని గ్రంథకర్త కోరెను. ఇప్పుడు పనిచేస్తూ, యేసు తిరిగి వచ్చి నపుడు **"విశ్రాంతి"** పొందుదము (4:9). క్రైస్తవులకు ఉద్యోగ విరమణ కార్యక్రమ మేదీలేదు. హెబ్రీ క్రైస్తవులు విశ్వాసముతో నడిచిరిగాని ఇప్పుడు, దేవుడు వారికి చేసిన వాగ్దానములను చూడలేకపోతున్నారు (10:36).

హెబ్రీ. 12:1-28లోగల హెచ్చరికను చూడుము. పన్నెండవ అధ్యాయములో గ్రంథకర్త చేసిన హెచ్చరికను మూడు భాగములుగా విభజించవచ్చును. 10:32 నుండి పదకొండవ అధ్యాయము వరకు గల విషయములను సందర్భానుసారముగా అర్థము చేసికొనగలము గనుక, మొదటి భాగమును ఈ పాఠములోనే పరిశీలింతుము.

అతడు చేసిన మొదటి హెచ్చరికను 12:1-13లో కనుగొందము. పదకొండవ అధ్యాయములో ఉదహరించబడిన విశ్వాసముగల ప్రజలందరి గూర్చి ఆలోచించమని అతడు వారిని హెచ్చరించెను. హెబ్రీ క్రైస్తవులు ఏ కార్యక్రమము వలన తమ మొదటి దినములలో మేలుపొందిరో, అలాంటి కార్యక్రమము ద్వారా ఈ ప్రజలు దేవుని పిల్లలుగా ఎదిగారు. దేవుడు ఎల్లపుడు తన బిడ్డలను 'శ్రమల ద్వారా శిక్షణ' అను కార్యక్రమముతో పెంచును. దేవుని వాగ్దానములు పరిమితమై యున్నప్పటికిని, హెబ్రీ 11లోగల ప్రజలు విశ్వాసము ద్వారా వెలిగింపబడి జీవించిరి. దేవుని

రాజ్యమును, విశ్వాసులైన పిల్లలుగా స్వతంత్రించుకొనుటకు క్రమశిక్షణతో కూడిన జీవితం అవసరమని వారు అర్థము చేసికొనిరి.

కృపను బట్టియే వాగ్దానములన్ని చేయబడెను. యేసు యొక్క యాజకత్వము కూడ కృపయే. అయినను, దేవుని కుమారులుగా వృద్ధిచెందుట ఆత్మీయ పెరుగుదల యొక్క కార్యక్రమమైయున్నది. అది 'క్రీస్తునందు' పరిశుద్ధాత్మ పరిశుద్ధపరచు కార్యక్రమమైయున్నది. 2 థెస్స. 2:13-15; 1 పేతురు1:2; 1 పేతురు1:2-11ను చూడుము. పరిశుద్ధాత్మ నడిపింపులో, జీవనియమము కానివాటిని చేయకుండ ఉండుటకు విశ్వాసముతో మనము కృషిచేస్తుండగా, దేవుడు మన పాపములను క్షమించి మన బలహీనతలను ఉపేక్షించును. అయితే క్రైస్తవులు తమ 'శరీర కార్యములను చంపవలసి యున్నది.' (రోమా 8:13). పరిశుద్ధాత్మ, క్రైస్తవులను నడిపించును గాని ప్రతిదినము మనము ఎదుర్కొను పరీక్షలను పరిశుద్ధాత్మ ఎదుర్కొనడు. మనలను మనము పరీక్షించుకొని నిర్ణయించుకొనవలసి యున్నది గనుక, 'వడలిన చేతులను సడలిన మోకాళ్ళను బలపరచుడి.'

హెబ్రీ క్రైస్తవులు అలసిపోయి తమ ధైర్యమును పోగొట్టుకొనుచుండిరి. 'మనము కూడ ప్రతి భారమును, సుళువుగా చిక్కులు పెట్టు పాపమును విడిచి పెట్టి, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము' (12:2)అని వారు హెచ్చ రింపబడినారు. వారు గురిలేని వారిగా కొట్టుకొని పోకుండునట్లు, 'విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూడవలసియున్నది' (12:2). మొదట ఈ మెట్లన్నిటిని ఎక్కాలని తీర్మానించు వరకు, వారు పూర్వము అనుసరించిన 'శ్రమల ద్వారా శిక్షణ' అను కార్యక్రమములో ప్రవేశించుటకు వారు మరల ఇష్టపడరు. వారు తాము మొదట కలిగియున్న దేవుని కుమారులమను గుర్తింపునకు తిరుగవలెనని గ్రంథకర్త వారిని వేడుకొనెను (12:5-11). మానవాళి తమ గుర్తింపును బట్టియే సహజముగా ప్రవర్తించుదురు. మనము గుర్తింపుకు సంబంధించిన సమస్యను కలిగి యుంటే, పరిశుద్ధాత్మ మనకు సహాయము చేయుటకు ఇష్టపడుచున్నాడు. గలతీ. 4:4-7; రోమా 8:16; 1 యోహాను 3:24ను చూడుము.

'మీరు శిక్ష పొందని యెడల' (ప్రతి ఒక్కరు శిక్షలో పాలుపంచుకొందురు) దుర్భీజులేగాని కుమారులు కార'ని గ్రంథకర్త వారిని మరియు మనలను హెచ్చరించెను. 12:8.

ఈ పత్రికను పొందినపుడు వారి మధ్య ఏమి జరుగుచున్నదో తెలుసుకొను ప్రయత్నమును రాబోవు పాఠములో పూర్తి చేయుదము.